Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 201 పేజీలు 8 వెల : 5 గురువారం 12 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను


తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



2లో..

## 24 అజెండా అంశాలకు

### కేబినెట్ ఆమోదం

నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి

గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ





# రాష్ట్రం ప్రగతి పథం

స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశిరచిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని గవర్నర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పన 46.86 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతోందన్నారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్ల రిక్రూట్మెంట్ కూడా ప్రభుత్వం పూర్తి చేసిందని వివరించారు.



- స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రగతి పయనం
- 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం
- 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు
- విద్యుత్, సాగునీటి పారుదల రంగాల్లో తిరోగమనం
- వ్యవస్థల నిర్వీర్యంతో కుంటుపడిన అభివృద్ధి రంగం
- ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం


అమరావతి: రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు రాష్ట్ర పురోగతికి విఘాతం కలిగించిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా సంక్షేమం అనే కోణంలోనే.. ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని తీసుకుంటోందని తెలిపారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో సూపర్ సిక్స్ సహా ఇతర డీబీటీ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రయోజనం చేకూరుతోంద న్నారు. 66 లక్షలకు పైగా విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని గవర్నర్ వెల్లడించారు. 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు తలెత్తాయి. రాష్ట్ర అభివృద్ధి స్తంభించింది. ఆర్థిక ఒత్తిడి తీవ్రమైంది. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగు నీటి పారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చవిచూశాయి. గత చేదు అనుభవాలతో విసిగి వేశారిన ప్రజలు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. గత 19 నెలలుగా మా ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోంది. సూపర్-6, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యాలలో కీలక సవరణలు చేశాం. 7 శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. సంక్షేమాన్ని అభివృద్ధితో సమతుల్యం చేయడానికి పది సూత్రాలు రూపొందించాం. సంపదను సృష్టించే ప్రగతి చక్రాన్ని నిర్మించడమే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశిరచిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని గవర్నర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతోందన్నారు.

### 11 వ తేదీ..11మంది..

## 11 నిముషాలు

వైకాపా హాజరుపై స్పీకర్ ఛలోక్తులు

అమరావతి: ఏపీ అసెంబ్లీ లాబీలో మీడియాతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరై కాసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ స్పందిస్తూ 11వ తేదీన 11 మంది 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు!.. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా..! అని వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యాయి. సభ ఆరంభమైన కాసేపటికే వైసీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలంతా 11 నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. తిరుమల లడ్డూ గోవిందా, గోవిందా అంటూ లాబీల్లో నినాదాలు చేశారు. ఈ సమయంలో జై జగన్ అనే నినాదాలని వైసీపీ సభ్యులు చేయగా.. నినాదాలు చేయొద్దని జగన్ వారించినట్లు తెలుస్తోంది. జగన్ చెప్పిన వినకుండా మరింత బిగ్గరగా సభ్యులు అరిచారు. సరిగ్గా 10 గంటలకు అసెంబ్లీలోకి వైసీపీ సభ్యులు వెళ్లి.. కేవలం 11 నిమిషాల పాటు నినాదాలు చేసి వైసీపీ సభ్యులు బయటకు వచ్చారు.



2లో..

# అసెంబ్లీలో సబ్జెక్టుపై అవగాహనతో రావాలి

ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని సబ్జెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు.

ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు

ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే

ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన




సభలో నినాదాలు చేస్తూ వైసిపి వాకౌట్

# గవర్నర్ ప్రసంగం అడ్డుకునే యత్నం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. లడ్డు కల్తీ ఆరోపణలు, నిరుద్యోగ భృతి అంశం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి విషయాలపై ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సభలో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీ సభ్యుల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది.



# అసెంబ్లీలో సబ్జెక్టుపై అవగాహనతో రావాలి



అమరావతి: వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్దంగా ఉండాలన్నారు. సబ్జక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్దిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం.

కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. అన్ని మతాలను గౌరవించాలి.. భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు' అని చంద్రబాబు అన్నారు.

# 24 అజెండా అంశాలకు కేబినేట్ ఆమోదం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం' కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీకి సంబంధించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మెల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

# మహాశిరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



హైదరాబాద్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది.

శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ శ్రీ వై నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో (ప్లలె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదుపాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను లిలిలి.బిణబసబిఇశిబీబ.తిని వెబ్‌సైట్లో బుక్ చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450 0332లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ: అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేదని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు' అని అన్నారు. పరోక్షంగా రాహుల్ మోడీనుద్దేశించి వ్యాఖ్యానించారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ÷ల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

# మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు



**14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్**

**15,16. సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ**

**24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు**

**బిఏసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం**

అమరావతి:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు

నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది.

19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా? వద్దా? అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయించారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది. ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆమోదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బ్జడెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.

# మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే



**అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు**

**7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు**

**పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి**

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబుబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రద్శించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది.

నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది.116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210-1290 వార్డులను, బీఆర్ఎస్ 860-930 వార్డులను, బీజేపీ 250-270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, బీజేపీ 3-6, ఇతరులు 4-7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-9, ఇతరులు 1-2 వార్డులు

గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, బీజేపీ 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, బీజేపీ 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, బీజేపీ 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68-76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29-36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3-5 బీజేపీ, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210-1290, బీఆర్ఎస్ 860-930, బీజేపీ 250-270, ఏఐఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

# దేశం అభివృద్ధి చెందడాన్ని ఓర్వని కాంగ్రెస్స

**రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ,:అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధిపథంలో ఉండడాన్ని చూసి కాంగ్రెస్ ఓర్చుకోలేకపోతోందని.. అందువల్లే ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందనే ఆధారాలు చూపాలని రాహుల్‌కు సవాల్ విసిరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడి స్థానానికి తగిన నేత కాంగ్రెస్‌లో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాహుల్ ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురీపై లోక్‌సభలో తీవ్రమైన ఆరోపణలు చేశారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ హక్కులను ఉల్లంఘిస్తూ.. కేంద్రమంత్రిపై చేసిన ఆరోపణలకు గానూ విపక్ష నేతపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు జారీ చేస్తామన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నప్పటికీ రాహుల్ తాను అడిగిన ప్రశ్నలకు ఇతరులు చెప్పే సమాధానాలు వినకుండానే సభ నుంచి వెళ్లిపోతారని మండిపడ్డారు. ఒక సభ్యుడు ప్రసంగం చేసిన వెంటనే సభ నుంచి బయటకు వెళ్లకూడదనే నియమం ఉందని ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు.

# అధికార దుర్వినయోగం... ఉల్లంఘనలు

**మున్సిపోల్స్‌పై హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో.. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా అధికార దుర్వినియోగానికి, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. నామినేషన్ల దాఖలు మొదలు పోలింగ్ వరకూ కాంగ్రెస్ అనేక అరాచకాలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు తెగబడటం హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. చట్టాన్ని లెక్కచేయకుండా అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తిన కొందరు పోలీసుల తీరు గర్హనీయమని ఖండించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, దుష్ట పన్నాగాలు ప్రజల తీర్పును ఏమాత్రం ప్రభావితం చేయలేవని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అధికార పార్టీ అకృత్యాలకు అదరకుండా, బెదరకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చివరి వరకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు చెప్పారు.

ఉత్తేజిత దినపత్రిక



# దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా

ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి )



ఫిబ్రవరి 11వ తేదీన శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

## ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల

బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి



: బేతంచెర్ల పట్టణంలోని సుందరయ్య కాలనీలోడోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,చొరవతోఏళ్ల నాటి త్రాగునీటి సమస్య పరిష్కరమైనదని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు,అన్నారు.వారు మాట్లాడుతూ కాలనీలో ప్రజలు వేసవికాలంలో త్రాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. త్రాగు నీటి సమస్యను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,దృష్టికి కాలనీవాసులు తెలపడంతో ఎమ్మెల్యే స్పందించి నూతన బోరును మంజూరు చేశారు. బుధవారం కాలనిలో బోరు వేయగ నీళ్లు పడడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోఏరియా బూత్ ఇంచార్జీ కానాల అంజి,టిడిపి నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, బోయ శీను,తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలి

: సిపిఐ ఎంఎల్.లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు.

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 11:





దేశవ్యాప్తంగా 12వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐసీసీటియు, కిసాన్ మహాసభ, ఐఎఫ్టియు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, పి. మజ్జిద్ మియా. మాట్లాడుతూ సమ్మెకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన పలు విభాగాల అధికారులు, సిబ్బంది మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఢ ప్రైవేటు బ్యాంకుల సిబ్బందిఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి, ఇండియన్ బ్యాంక్ అధికారులుసొసైటీ ఢ ఫైనాన్స్ బ్యాంక్ ఉద్యోగులుమున్సిపల్ వర్కర్స్
కాంట్రాక్ట్ ఢ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుసచివాలయ సిబ్బందిఅంగన్వాడి, ఆశా కార్యకర్తలుమధ్యాహ్న భోజన కార్మికులుఆటో కార్మికులు
భవన నిర్మాణ కార్మికులు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం, నేటి ఉదయం 10 గంటలకు నందికొట్కూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి మహా ప్రదర్శన ర్యాలీ ప్రారంభమై, కొత్త బస్టాండ్, మిడుతూరు రోడ్డు సర్కిల్, ఆత్మకూరు రోడ్డు సర్కిల్ మీదుగా సాగనుందన్నారు.
ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సమ్మె ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన సందేశం వెళ్లాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )



ఫిబ్రవరి 11వ తేదీన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# మందకృష్ణ మాదిగ 13 నా సభను జయప్రదం చేయండి,

ఫిబ్రవరి 13వ తేదీన మందకృష్ణ మాదిగ రాక కరపత్రాలు విడుదల

దేవనకొండ ఫిబ్రవరి 11 ( ఉత్తేజిత)



కర్నూల్ జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం, హాల్వి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ శుక్రవారం విచ్చేయుచున్న సందర్భంగా కరపత్రాలును బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ లో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ,
యం ఆర్ పి ఎస్, దేవనకొండ మండలం ఇంచార్జ్ కె చిన్న సంజన్న మాదిగ, ఆదేశాల మేరకు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం యం ఆర్ పి ఎస్ దేవనకొండ మండల అధ్యక్షులు మాచాపురం ఈరన్న మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కోటకొండ పెద్దయ్యా మాదిగ మాట్లాడుతూ........భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు. అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ తీసుకున్న తర్వాత కర్నూలు జిల్లాకు రావడం మొట్టమొదటిసారి అని మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల, జిల్లా నాయకత్వం,మండలా నాయకత్వం, గ్రామస్థాయిలో ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనీ ఆయనకు మండల నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నరసింహులు మాదిగ, పల్లె దొడ్డి కిష్టన్న మాదిగ, రంగస్వామి మాదిగ, రాజు మాదిగ, ఐస్వామి మాదిగ, శ్రీనివాసులు మాదిగ, గిడ్డయ్యా మాదిగ, బళ్లారి శీనన్న మాదిగ, దుబ్బన్న మాదిగ, పరమేష్ మాదిగ, తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి )

ఫిబ్రవరి 11వ తేదీన అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి నడకదారిన భారీగా తరలివస్తున్న భక్తులకు అందిస్తున్న వైద్య సేవలపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు బుధవారం శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నడకదారిన పాదయాత్ర ద్వారా చేరుకున్న భక్తులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు అస్వస్థతకు గురైన భక్తుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కల్పించిన పడకల సదుపాయం, తాగునీటి ఏర్పాటు, విశ్రాంతి గదులు, శుభ్రత నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఔషధాల లభ్యత, అత్యవసర మందుల నిల్వలు, అవసరమైన వైద్య పరికరాల అందుబాటు పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, డ్యూటీ చార్ట్, రోగుల నమోదు విధానం తదితర పరిపాలనా అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భక్తులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. సేవలలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి అవసరమైన వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఏపీఎన్జీవోస్ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 11:



ఏపీ ఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ, నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు భోజన విరామ సమయ ప్రదర్శనలు నిర్వహించబడును. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి అని ఏపీ ఎన్జీవోస్ నందికొట్కూర్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు రాముడు, సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కార్మిక చట్టాల రద్దు.వేతన సవరణ
పి ఎఫ్ ఆర్ డి ఎ చట్టం రద్దు, పెండింగ్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు పీఎస్యూలు ఢ సొసైటీలకు 62 ఏళ్ల పదవీ విరమణ సి పి ఎస్ ఉద్యోగుల కోసం మెమో--57 అమలు తదితర డిమాండ్లను కోరారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు చెంచన్న, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్, ఉమెన్స్ జాయింట్ సెక్రెటరీ వెంకట్ లత తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెట్రోల్ పంప్ను ప్రారంభించిన :మాండ్రా శివానందరెడ్డి

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఫిబ్రవరి 11 :

నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం జూటూరు గ్రామ పొలిమేరలో బాణకచెర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కన్వీనర్ రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ సంఘమ్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర రావు, భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్, సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, రుద్రవరం సురేష్ కరీం బాష, నారపరెడ్డి, పూసల కృష్ణ, ఆఫీజ్, మధు, నాగలక్ష్మి రెడ్డి, కన్వీనర్ జి మోహన్ రెడ్డి, క్లస్టర్ గిరిశ్వర్ రెడ్డి, రవికాంత్, మూర్తుజావాలి, జాకీర్ హుసైన్, జమీల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించండి!


ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 11 సి.బెళగల్



మండలంలో సచివాల సిబ్బంది ద్వారా జరుగుతున్న ఏకీకృత కుటుంబ సర్వేను, ఈ పిల్లలు మండల కేంద్రంలో మండల ఎంపీడీవో రాణెమ్మ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏకీకృత కుటుంబ సర్వే చేసే విధానాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని స్వీకరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 18706 కుటుంబాలకు గాను 11784 కుటుంబాలను సర్వే చేసినట్లు ఇప్పటివరకు 63% సర్వేను పూర్తి చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా మండల ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. ఈ సర్వేలో గ్రామ అభివృద్ధి అధికారి సౌందర్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## చేనులో అగ్నిప్రమాదం -- మంటల్లో చిక్కుకుని రైతు మృతి..

ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూర్. ఫిబ్రవరి.11



నంద్యాల జిల్లా, జూపాడు బంగ్లా మండలం:జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. జూపాడు బంగ్లా మండలంలోని పొలిమేర ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. నందికొట్కూరు పట్టణంలోని కోట వీధికి చెందిన బంగారు చిన్న శేఖర్ రెడ్డి తన సొంత వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నాడు.
బుధవారం తన పొలంలో పెరిగిన కంప చెట్లను తొలగించేందుకు చేనుకు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆయన బయటపడలేక మంటల్లోనే చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.
ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా, లేక ఎవరైనా కావాలని నిప్పంటించారా అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

**దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11 :-**



శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారుడిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11 :-**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. డీఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# నంద్యాల ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్, అటవీ శాఖ ముఖ్య సంరక్షకుడు మరియు ఫీల్డ్ డైరెక్టర్ శివరాత్రి సమయంలో టైగర్ రిజర్వ్ గుండా నడిచి వెళ్ళే యాత్రికులు శ్రీశైలం ఆలయానికి చేరుకోవడానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నియంత్రించడానికి మరియు యాత్రికుల సంక్షేమానికి కృషి చేస్తున్న అధికారులు, ప్రొటెక్షన్ వాచర్లు మరియు వాలంటీర్లు సహా ప్రాజెక్ట్ టైగర్, ఆత్మకూర్ డివిజన్ సిబ్బంది కృషి ప్రశంసనీయం.

1. టైగర్ రిజర్వ్ ప్రవేశ ద్వారం నుండి భీమునికొలను వరకు 7 ప్రదేశాలలో తాగునీరు అందించబడింది.
2. యాత్రికులకు మందులు సరఫరా చేయడానికి మరియు ప్రథమ చికిత్స అందించడానికి ప్రైవేట్ ఆసుపత్రుల సహాయంతో 5 వైద్య శిబిరాలను నియమించారు మరియు భక్తులకు మజ్జిగ కూడా అందించారు.
3. జీవ వైవిధ్యంపై దుష్ప్రభావాలను నియంత్రించడానికి మరియు కాలినడకన వెళ్ళే భక్తుల సంక్షేమం కోసం ప్రొటెక్షన్ వాచర్లు మరియు వాలంటీర్లు సహా దాదాపు 400 మంది అటవీ సిబ్బందిని అన్ని (7) ప్రదేశాలలో (3) షిఫ్టులలో నియమించారు.
4. ఆహార సరఫరాదారులందరికీ ఆహార సరఫరా కోసం స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులను ఉపయోగించాలని మరియు ప్రాంగణాన్ని ప్లాస్టిక్ లేకుండా ఉంచాలని కూడా సూచించబడింది, తదనుగుణంగా (5) యాత్రికులకు ఆహారం సరఫరా కోసం ఉపయోగిస్తున్న ప్రదేశాలు. 5. అనారోగ్యంతో బాధపడుతున్న లేదా ఏదైనా అత్యవసర సహాయం అవసరమైన యాత్రికులను రక్షించడానికి స్పెషల్ ఫారెస్ట్ సిబ్బందిని స్ట్రెచర్లతో







అందుబాటులో ఉన్నారు6. వైర్లెస్ సెట్లు మరియు వాకీ-టాకీల ద్వారా పరిస్థితిని పర్యవేక్షించడానికి ఆత్మకూర్ హెడ్ క్వార్టర్స్ 24 గంటలూ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. 7. టైగర్ రిజర్వ్ యాత్రికులు కాలినడకన పుణ్యక్షేత్రానికి చేరుకోవడంతో టైగర్ రిజర్వ్ కోర్ ప్రాంతం నుండి తరిమివేయబడిన పులుల కదలికపై చీూ= సిబ్బంది నిఘా ఉంచారు. 8. శ్రీశైలం ఆలయానికి దారితీసే ఫుట్ ట్రాక్ అటవీ మంటలను ఆర్పడానికి అగ్ని ప్రమాదాలను ట్రాక్ చేయడానికి పైలట్లతో డ్రోన్లను కూడా అందుబాటులో ఉంచుకున్నారు. నంద్యాల జజఖీ, ఖీణూ యాత్రికులతో మాట్లాడుతూ, చీూ= అధికారులు చేసిన ఏర్పాట్లపై చాలా మంది యాత్రికులు సంతృప్తి వ్యక్తం చేశారని మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నియంత్రించడానికి తీసుకున్న చొరవ తీసుకున్నారుప్రాజెక్ట్ టైగర్ కేవలం 30% మందితో మాత్రమే నడుస్తున్నందున, యాత్రికుల రద్దీని నిర్వహించడంలో చీూ= అధికారులకు తమ సాధ్యమైనంత సహాయాన్ని అందించాలని జజఖీ జిల్లా పరిపాలనను కోరారు మరియు సహజ వనరులను రక్షించే ప్రాథమిక బాధ్యతను యాత్రికులు సహకరించాలన్నారు-బి. విజయ కుమార్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఒ ఫీల్డ్ డైరెక్టర్, చీూ=, ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్, నంద్యాల

# శ్రీశైలం చేరుతున్న భక్తులకు కల్పించిన సౌకర్యాలపై సమగ్ర పర్యవేక్షణ - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్

**శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 11 :-**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని క్యూలైన్లు, ట్రాఫిక్ నిర్వహణ, దర్శనాల ఏర్పాట్లు, అన్నదాన భోజనాల వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర సదుపాయాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో వచ్చే భక్తులకు ప్రత్యేక వైద్య బృందాలు, మొబైల్ అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, శుచితా ఏర్పాట్లు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నియంత్రిత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నామని, భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. క్యూలైన్లలో తొందరపడకుండా, చిన్నపిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత తాగునీరు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ స్పందన కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. డిఐపిఆర్ఓ, నంద్యాల ద్వారా జారీ

# 11. పి కె పి 1 జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్

**11. పి కె పి.2శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి ముప్పు**

**అమరావతి,ఫిబ్రవరి 11**




ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ప్లాస్టిక్ నిషేధించి జ్యూట్ బ్యాగ్,జూట్ వస్తువుల శిక్షణ పొందే మహిళలు ఆర్థికంగా ఎదగవచ్చని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం ల్యాంప్ సంస్థ,జన చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్, జూటుతో తయారుచేసే వివిధ రకాల వస్తువుల రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని సాల్మన్ పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాల్మన్ పాల్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు ఇంటి వద్ద నుండే జ్యూట్ వస్తువులను తయారు చేసుకోవచ్చని ఆవస్తువులను మార్కెటింగ్ చేయటం ద్వారా కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు
ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ఇంటినుండే ప్లాస్టిక్ నిషేధించి జ్యూట్ బ్యాగులను ఉపయోగించుకోవాలని కోరారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఈశిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ ప్రతినిధులు తురకా మంగయ్య,షేక్ బాజీ, గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్,జన చైతన్య సమితి ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్,షేక్ లియాఖత్ ఆలీ, శిక్షకురాలు షేక్ జుబేదా తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలకు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తుల పయనం--

**నంద్యాల, ఫిబ్రవరి 11:**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహానంది శ్రీ మహానందీశ్వర స్వామి మరియు అమ్మవార్ల ఉత్సవమూర్తులు బుధవారం నంద్యాల పట్టణానికి పయనమయ్యారు. కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు సంప్రదాయంగా పెళ్లిపెద్దలుగా ఆహ్వానించాల్సిన నంద్యాల బ్రహ్మనందీశ్వర స్వామి సమేత పార్వతి గంగాదేవి అమ్మవారిని ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.
వేదమంత్రాల నడుమ, మంగళవాయిద్యాల మధ్య ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా బయలుదేరారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మహానంది నుంచి నంద్యాల వరకు ఉత్సవమూర్తుల పయనం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

ఫిబ్రవరి 11: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷- జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే.

# నూతన పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాండ్ర..





పాములపాడు మండలం జూటూరు గ్రామ పొలిమేరలో బాణకచెర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య గారి ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కన్వీనర్ రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ సంఘమ్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర రావు, భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్, సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, రుద్రవరం సురేష్ కరీం బాష, నారపరెడ్డి, పూసల కృష్ణ, ఆఫీజ్, మధు, నాగలక్ష్మి రెడ్డి, కన్వీనర్ + మోహన్ రెడ్డి, క్లస్టర్ గిరిశ్వర్ రెడ్డి, రవికాంత్, మూర్తుజావాలి, జాకీర్ హుసైన్, జమీల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మున్సిపల్ ఎన్నికలు పోలింగ్..


- ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో నేడు పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ఓటింగ్
- రీపోలింగ్ అవసరమైతే రేపు నిర్వహణ
- మక్తల్ ఆరో వార్డు ఎన్నిక వాయిదా
- 13న లెక్కింపు.. 16న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక

రాష్ట్రంలో 'పుర'పోరుకు రంగం సిద్ధమైంది. ఏడు నగరపాలక సంస్థల్లోని 412 డివిజన్లు, 116 పురపాలక సంఘాల్లోని 2,569 వార్డుల్లో బుధవారం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రీపోలింగ్ అవసరమైతే 12న నిర్వహిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల లోపల, బయట వెబ్‌కాస్టింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొంది. ఓట్ల లెక్కింపు 13న జరుగుతుంది. 16న కార్పొరేషన్ల మేయర్లు, ఉపమేయర్లు, మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్ల పదవులకు పరోక్ష ఎన్నికలు జరగనున్నాయి.

**మొత్తం ఏడు నగరపాలక సంస్థల్లోని 414 డివిజన్లకు, 116 పురపాలికల్లోని 2,582 వార్డులను ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఇందులో రెండు డివిజన్లు, 12 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మక్తల్‌లోని ఆరో వార్డు భాజపా అభ్యర్థి మృతి వల్ల అక్కడ ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 412 డివిజన్లు, 2,569 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 12,944 మంది బరిలో ఉన్నారు. 16,382 బ్యాలెట్ బాక్స్‌లను ఉపయోగించనున్నారు. 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 41,773 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు.**



# క్రెడిట్ స్కోరు ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటున్నారా?




క్రెడిట్ కార్డుల్ని వాడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రెడిట్ కార్డు వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇదే మీ వడ్డీ రేట్లను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అందుకే మీ క్రెడిట్ స్కోరు ఎంత ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలి. ఇప్పుడు పాన్ కార్డుతో క్రెడిట్ స్కోరు ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.

ప్రస్తుత రోజుల్లో డెబిట్ కార్డు కంటే క్రెడిట్ కార్డు వాడకం ఎక్కువైంది. అయితే క్రెడిట్ కార్డు వాడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిపైనే మీ క్రెడిట్ హిస్టరీ ఆధారపడి ఉంటుంది. లిమిట్‌లో ఎక్కువ వాడినా, టైంకు బిల్ పే చేయకపోయినా క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. దీనిని బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే వడ్డీ తక్కువగా పడుతుందని చెప్పొచ్చు. క్రెడిట్ స్కోరు అనేది.. మన ఆర్థిక స్థితిగతుల్ని, రుణాలు తీర్చగలిగే సామర్థ్యాన్ని తెలిపే ఒక కొలమానం అని చెప్పొచ్చు. అందుకే క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం ఉత్తమం. దీని ద్వారానే మనం క్రెడిట్ స్కోరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతాం. పాన్ కార్డు ద్వారా కూడా సిబిల్ స్కోరు చెక్ చేసుకోవచ్చు.

తొలుత మీ పాన్ కార్డు దగ్గర ఉంచుకోవాలి. దీంట్లో ఉన్న ప్రకారం మీ పేరు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబర్లను క్రెడిట్ స్కోరు తెలిపే వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సి వస్తుంది.

దేశంలో సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్వీఫాక్స్ వంటి చాలా క్రెడిట్ బ్యూరో సంస్థలు ఉన్నాయి. ఇవి క్రెడిట్ రిపోర్టుల్ని అందిస్తుంటాయి. వీటిల్లో దేన్నయినా మీరు ఎంచుకొని చెక్ చేసుకోవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లలో చెక్ చేసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టారా?



మీకు ఇటీవలే వివాహం జరిగిందా? భవిష్యత్? కోసం ఇప్పటి నుంచే ఆలోచించండి. కొత్త జంట కచ్చితంగా మంచి ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి కొత్తగా పెళ్లైన వారు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆర్థిక పాఠాలు నేర్చుకోవాలో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

బ్యాచిలర్ జీవితానికి స్వస్తి పలుకుతూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారా? నిన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లున్నవారు, పెళ్లి తరువాత మనం అనే కొత్త బంధంతో ముందుగు వెళ్లాలి. తమ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఇద్దరూ భాగస్వాములు కావాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఒక మంచి అవగాహనతో ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుంది. భవిష్యత్ కోసం ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి.

వాస్తవానికి పెళ్లయిన వెంటనే డబ్బు గురించి మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ, డబ్బుల విషయంలో ఎలాంటి మొహమాటానికి తావులేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన ఆర్థిక చర్చ.. వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందంటున్నారు. అందుకే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కొత్త జంట.. ఆర్థిక విషయాలపై తమ జీవిత భాగస్వామి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు, పెట్టుబడులు, జీవిత లక్ష్యాల విషయంలో వ్యక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. కాబట్టి కొత్తగా పెళ్లైనవారు తమ అభిప్రాయాలను సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక వేసుకుంటే.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఒక జంటగా ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం తొలి రోజుల్లో కాస్త ఇబ్బందే. వ్యక్తిగత, ఆర్థిక లక్ష్యాలు భిన్నంగా ఉండవచ్చు. అందుకే భాగస్వామితో మీ లక్ష్యాల గురించి స్పష్టంగా చెప్పాలి. అలాగే మీ భాగస్వామి అభిప్రాయాలు సైతం అడిగి తెలుసుకోవాలి. అందులో ఇద్దరికి మధ్య ఉమ్మడిగా ఉన్న వాటిని ఒక చోట రాసి పెట్టుకోవాలి. ముఖ్యంగా సొంత ఇల్లు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, పదవీ విరమణ కోసం పొదుపు, తొందరగా పదవీ విరమణ లాంటి లక్ష్యాల గురించి చర్చించుకుని, ఒక పటిష్టమైన ప్రణాళిక వేసుకోవాలి.

కొత్త జీవితం ప్రారంభమైన వెంటనే ఆదాయం, అప్పులు, ఖర్చులు, వ్యక్తిగత అలవాట్లు తదితర ఆర్థిక అంశాలపై చర్చించేందుకు చాలా మంది సంకోచిస్తారు. కానీ ఆర్థిక విషయాలను నిజాయితీగా చర్చించుకోవాలి. నిజాయతీగా ఉండటం వల్ల దంపతుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతుంది. అలాగే మీరు ఆర్థికంగా ఎక్కడున్నారో తెలుసుకోవడం సాధ్యమవుతుంది. సురక్షితమైన భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు వీలు కలుగుతుంది. ఖర్చు చేసే విషయంలో వ్యక్తుల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకరు సేవింగ్స్ చేస్తే.. మరొకరు దుబారా ఖర్చులు చేస్తుంటారు. అలాగే ఒకరికి పెట్టుబడులపై అవగాహన ఉంటే.. మరొకరికి పొదుపు చేయడంపై దృష్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులు తమ మధ్య సమన్వయం సాధించడం చాలా అవసరం. వాస్తవానికి ఒక వ్యక్తి బలం, మరో వ్యక్తి బలహీనతను దూరం చేయగలగాలి. అప్పుడే ఆర్థిక విషయాలపై మెరుగైన నియంత్రణ సాధించేందుకు వీలవుతుంది. ఫలితంగా భవిష్యత్ ఆర్థికంగా బాగుంటుంది.

# లాభాలే కాదు ఈ నష్టాలూ ఉంటాయి..

మీ క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేయాలనుకుంటున్నారా? అయితే కొన్ని విషయాలు ముందే తెలుసుకోండి. యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేయడం ద్వారా లాభాలతో పాటు కొన్ని ప్రతికూల అంశాలూ ఉన్నాయి. కొన్నిసార్లు ఇబ్బందులు పడాల్సి రావొచ్చు. ఆ వివరాలేంటో ఓసారి పరిశీలిద్దాం.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించటంలో భాగంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)తో క్రెడిట్ కార్డులను సైతం లింక్ చేసుకునేందుకు అనుమతించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రూపే క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే చాలా బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డుల వినియోగదారులకు యూపీఐతో లింక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి. అయితే, ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేసుకోవడం ద్వారా ప్రయోజనాలే కాదు.. కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయి. అవేంటో కచ్చితంగా తెలుసుకోవాలి.

లాభాలు.. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటేనే యూపీఐ చెల్లింపులు చేయొచ్చు. ఆర్‌బీఐ నిర్ణయంతో రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసి క్రెడిట్ లిమిట్ వరకు పేమెంట్లు చేయొచ్చు. తిరిగి చెల్లించేందుకు కొంత సమయం ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. డెబిట్ కార్డు ద్వారా జరిపే యూపీఐ పేమెంట్లకు ఎలాంటి రివార్డులు ఉండవు. అదే క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లూ పొందొచ్చు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. పాయింట్ ఆఫ్ సేల్ (%్రూూ%) కార్డు స్వైప్ మెషిన్లు లేని




చిన్న దుకాణాల్లోనూ యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డులను వినియోగించుకోచ్చు. యూపీఐ ద్వారా జరిపే చిన్న చిన్న పేమెంట్లు కూడా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో దర్శనమిస్తాయి. అదే క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే.. బ్యాంక్ స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంటుంది. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో మాత్రమే నమోదవుతాయి. ప్రతికూలతలు.. మాస్టర్, వీసా వంటి నెట్‌వర్క్‌లపై పనిచేసే క్రెడిట్ కార్డులను యూపీఐతో లింక్ చేసుకునే అవకాశం లేదు. కేవలం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధిస్తారు. వ్యాపారులపై దీని వల్ల అదనపు భారం పడుతుంది. అంటే యూపీఐతో జత చేసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఈ తరహా పేమెంట్లను వారు స్వీకరించటాని కి నిరాకరించవచ్చు. వ్యక్తిగత యూపీఐ ఐడీని ఉపయోగించే చిన్న వ్యాపారాలకు క్రెడిట్ కార్డ్‌లతో యూపీఐ లావాదేవీల పేమెంట్లు సాధ్యం కాదు. బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోయినా క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు.

# దుమ్మురేపుతున్న స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దుమ్మురేపుతున్నాయి. గత రెండు సెషన్లలో నష్టపోయిన సూచీలు ఇవాళ మళ్లీ రికార్డు స్థాయి లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఒక దశలో ఇవాళ ఏకంగా 1000 పాయింట్లకుపైగా పెరిగింది. అయితే ఇదే క్రమంలో ఒక స్టాక్ గత మూడేళ్ల కాలంలో అదిరిపోయే రిటర్న్స్ అందించింది. ఏకంగా 400 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇటీవల డిసెంబర్ ఆరంభంలో దూసుకెళ్లిన సూచీలు గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ ఇవాళ భారీగా పెరిగాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పెరిగి 70 వేల 600 మార్కు సమీపంలో ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 270 పాయింట్ల లాభంతో 21 వేల 200 మార్కు వద్ద ఉండటం విశేషం. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ దూసుకెళ్తున్నాయి. అయితే మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ పరుగులు పెడుతోంది. నమ్ముకున్న



ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. గత 3 సంవత్సరాల వ్యవధిలోనే ఏకంగా 400 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఇదే కెవాల్ కిరణ్ క్లాతింగ్ లిమిటెడ్ స్టాక్. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ షార్ట్ టర్మ్‌లోనే మతిపోగొట్టే ప్రాఫిట్స్ అందించింది. దీంట్లో డబ్బులు పెట్టిన ఇన్వెస్టర్ మంచి లాభాలు అందుకున్నాడని చెప్పొచ్చు. గత మూడేళ్లుగా స్థిరంగా లాభాలు అందిస్తోంది. సరిగ్గా 3 సంవత్సరాల కిందట ఈ స్టాక్ ధర రూ. 153.30 వద్ద ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ. 790 లెవెల్స్‌కు చేరింది. అంటే ఏకంగా 417 శాతం వరకు పెరిగింది. ఈ లెక్కన మూడు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద రూ. 5.16 లక్షలకు చేరింది. ఈ స్టాక్ ఆల్ టైం హై చూస్తే గనుక ఏకంగా 4068 శాతం పెరగడం విశేషం. అప్పుడు రూ. 19 షేరు నుంచి రూ. 790కి చేరింది. కెవాల్ కిరణ్ కంపెనీ విషయానికి వస్తే ఇది మెన్స్‌వియర్‌పై ఎక్కువ దృష్టి సారించింది. కిల్లర్, ఇంటిగ్రిటీ, లామన్ వంటి బ్రాండ్స్ దీనివే. ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ మంచి ప్రదర్శన కనబరిచింది. రెవెన్యూ ఏకంగా 16 శాతం పుంజుకుంది. కంపెనీ నికర లాభం రూ. 50 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే త్రైమాసికంలో ఇది రూ. 39 కోట్లుగా ఉండేది. ఇక ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఈ స్టాక్‌కు బై రేటింగ్ ఇచ్చింది. రానున్న రోజుల్లో రూ. 850 లెవెల్స్‌కు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. మార్కెట్ విలువ రూ. 4.71 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 827.45 కాగా.. కనిష్ట విలువ రూ. 364.15గా ఉంది.

# అయ్యప్ప భక్తులకు మరో శుభవార్త..

కేరళలోని పత్తనంథిట్టా జిల్లా పెరియార్ అభయారణ్యంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిని దర్శించుకోడానికి దేశం నలుమూలల నుంచే కాదు ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తారు. ఈ ఆలయంలో నవంబరు మూడో వారం నుంచి జనవరి మూడో వారం వరకూ జరిగే మండల-మకరు విళక్కు సీజన్‌లో స్వామి దర్శనం కోసం ఇరుముడితో పెద్ద సంఖ్యలో అయ్యప్పలు వస్తారు. ఈ సీజన్‌లోనే పూర్తిగా రెండు నెలల పాటు తెరిచి ఉంచే ఆలయం.. పూజలు ముగిసిన తర్వాత మూసివేస్తారు. శబరిమలకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న విషయం తెలిసిందే. తాజాగా,మరో రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం వందే భారత్ రైలును నడపాలని దక్షిణ రైల్వే నిర్ణయించింది. చెన్నై-కొట్టాయం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు ప్రకటించింది. ప్రత్యేక రైలును వారంలో రెండు రోజులు పాటు నడపనున్నట్టు తెలిపింది.

వందేభారత్ రైలు (06151 నెంబరు) డిసెంబరు 15, 17,22, 24 తేదీల్లో చెన్నై నుంచి, డిసెంబరు 16,18,23,25 కొట్టాయం నుంచి బయలుదేరుతుంది. డిసెంబర్ 15, 17, 22, 24 తేదీల్లో చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి నుంచి తెల్లవారు జామున 4.15గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 4.15 గంటలకు కొట్టాయం చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఇదే వందేభారత్ శబరి రైలు డిసెంబర్ 16, 18, 23, 25 తేదీల్లో కొట్టాయం నుంచి ఉదయం 4.40 గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 5.15 గంటలకు చెన్నై చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. కాట్పడి, సేలం, పాలక్కడ్, అలువా స్టేషన్లలో ఈ రైలుకు స్టాపులు ఉంటాయని తెలిపారు. మరోవైపు, తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ డిసెంబర్- జనవరి మాసాల్లో శబరిమలకు మొత్తంగా 51 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు రైల్వే శాఖ సోమవారం వెల్లడించింది. వీటితో కలిపి



మొత్తం శబరిమలకు 100 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాకినాడ, సికింద్రాబాద్, కాచిగూడ, విజయవాడ స్టేషన్ల నుంచి బయలుదేరు తాయి. డిసెంబరు రెండో వారం నుంచి జనవరి 20 వరకూ శబరిమలకు విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో శబరి యాత్రికుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడు పుతుంది. గతంతో పోల్చితే ఈ ఏడాది రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో పెద్ద సంఖ్యలో రైళ్లను ప్రకటించింది.

# సెక్రెటరీతో టెక్ సంస్థ సీఈఓ ఒప్పందం..

ఓ టెక్ సంస్థ సీఈఓ తన వద్ద సెక్రెటరీగా పనిచేసిన మహిళను బానిస మాదిరిగా ఉండాలని అందుకోసం ఏకంగా ఓ ఒప్పందం చేసుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం ఆమె నడుచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు. అంతేకాదు, అతడికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు సుఖాన్ని అందించాలి. విస్తుగొలిపే ఈ ఒప్పందంతో మహిళను బానిసగా చేసుకున్న అతడి వికృత ప్రవర్తన గురించి ఆలస్యంగా బయటపడింది. బాధితురాలు ఫిర్యాదుతో ఆ సీఈఓ బాగోతం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన ఓ టెక్ కంపెనీ సహ-వ్యవస్థాపకుడు తన మాజీ సెక్రెటరీని సెక్స్ బానిసగా చేసి.. చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శాన్-ఫ్రాన్సిస్కో సంస్థ ట్రేడ్‌షిఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు క్రిస్టియన్ లాంగ్.. తన వద్ద పనిచేసిన మహిళా ఉద్యోగిని సెక్స్ బానిసగా చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజే 'బానిస ఒప్పందం'పై బలవంతంగా సంతకం చేయించారని బాధితురాలు వ్యాజ్యం దాఖలు చేసింది. జేన్ డో అనే ఆమె.. లాంగ్ తనపై సంవత్సరాలపాటు అత్యాచారానికి పాల్పడి.. అత్యంత క్రూరంగా వ్యవహరించాడని ఆరోపించింది. ఈ వ్యాజ్యంలో ఆ కంపెనీపై కూడా ఆరోపణలు చేసింది. భౌతికంగా హింసించడం, మూత్ర విసర్జన చేయడం, పలు



వస్తువులను ప్రయివేట్ భాగాల్లోకి చొప్పించడం సహా అత్యంత క్రూరమైన చర్యలకు లాంగ్ పాల్పడినట్టు పేర్కొంది. అటు, లాంగ్ దుష్ప్రవర్తన కారణంగా ఈ ఏడాది ప్రారంభంలో ఎగ్జిక్యూటివ్‌ని సీఈఓగా తొలగించిన తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అతడిపై తీవ్రమైన లైంగిక ఆరోపణల గురించి ఫిర్యాదులు రావడంతో యాజమాన్యం ఉద్వాసన పలికింది. బాధితురాలు ఈ బానిస ఒప్పందం గురించి హెచ్‌ఆర్‌కు ఫిర్యాదు చేయగా.. 2020లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. దావాతో సమర్పించిన ఒప్పంద పత్రం ప్రకారం.. 'తన యజమానికి సెక్స్ అవసరమైనప్పుడు అతని కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.. కాలర్ ధరించనప్పుడు కూడా అతడితో సెక్స్‌కు నిరాకరించకూడదు.. ఆమె తన యజమానిని మొదటిసారిగా ప్రైవేట్‌గా చూసినప్పుడల్లా మోకాళ్లపై నిలబడి అతని కోసం ఏదైనా చేయగలదా అని అడగాలి.. ఒప్పందం ప్రకారం యజమాని విధించిన శిక్షను బానిస స్వీకరించాలి. అతడి పట్ల కోపం, నిరుత్సాహం లేదా విసుగు ప్రదర్శించకూడదు.. సరైన వస్త్రధారణతో పాటు బరువు కూడా 130-155 పౌండ్ల మధ్య ఉండాలి.. తన పురోగతిని వివరించే నివేదికను వారానికి ఒకసారి లాంగ్‌కి అందించాలి.. అన్ని విధాలుగా యజమానికి పూర్తిగా లొంగిపోవడానికి అంగీకరించాలి.. శిక్షకు గురికాకుండా యజమాని ఆదేశాన్ని పాటించడానికి ఎటువంటి పరిమితులు లేవు.. ఒప్పందంలోకి ప్రవేశించిన తర్వాత అందులోని మార్గదర్శకాలకు అనుగుణంగా శరీరంపై సర్వాధికారాలు యజమానికి చెందుతాయి..' అని షరతుల్లో పేర్కొన్నారు. బాధితురాలు మాట్లాడుతూ.. తాను ఉద్యోగాన్ని ప్రేమిస్తున్నందున ట్రేడ్‌షిఫ్ట్‌లో వచ్చిన అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఒప్పందంపై సంతకం చేసినట్టు చెప్పారు. ఈ ఆరోపణలను మాత్రం లాంగ్ ఖండించడం గమనార్హం. ఏకాభిప్రాయంతో తమ మధ్య లైంగిక సంబంధం కొనసాగిందని అన్నారు. అటు, టెక్ సంస్థ మాత్రం ఈ ఆరోపణలపై స్పందించడానికి నిరాకరించింది.

# 17 వాహనాలు ఢీ.. 16 మంది మృతి

హైవేపై చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ ట్రక్కు బీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా.. వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు వెనెజులాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలు జనం గాయపడినట్లు తెలుస్తోంది. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఒక్క ట్రక్కు కారణంగా 17 వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి.వెనెజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై బుధవారం ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళ్తూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలు కార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే.. వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గొప్పలు చెప్పుకున్న కెనడా ప్రధాని



ఖలీస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ.. వారి ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా కెనడా విఫలమైంది. కెనడా వేదికగా వేర్పాటువాద మూకలు రెచ్చిపోతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఆ దేశ ప్రధాని మాత్రం చెవికి ఎక్కించుకోవడం లేదు. సరికదా తిరిగి భారత్‌పైనే నిందలు వేస్తున్నారు. గత జూన్‌లో ఖలీస్థాన్ ఉగ్రవాది ఒకరు హత్యకు గురైతే.. ఇందులో భారత్ ఏజెంట్ల హస్తం ఉందని ఏకంగా కెనడా పార్లమెంట్ వేదికగా ప్రకటన చేశారు.

ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి కెనడా ప్రధాని భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. తమ బహిరంగ ప్రకటనలతో భారత్ భవిష్యత్తు కార్యాచరణ విషయంలో వెనుకడుగు వేసిందని బీరాలు పోయారు. భారత్‌పై చేసిన ఆరోపణలను సమర్థించుకొనే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హౌస్ ఆఫ్ కామన్స్‌లో తాను చేసిన ప్రకటన భారత్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారి కెనడాను సురక్షిత ప్రదేశంగా మార్చేందుకు దోహదపడిందని చంకలు గుద్దుకున్నారు.

కెనడాకు చెందిన సీటీవీ న్యూస్‌కు సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసులో భారత్‌కున్న సంబంధాలు మీడియాకు లీకయ్యే అవకాశం ఉండటంతో ముందుగా తానే సెప్టెంబర్ 18న బహిర్గతం చేశానని కెనడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఈ పరిణామాలపై ప్రభుత్వానికి పూర్తి పట్టుందని కెనడా పౌరులకు తెలియజేయడానికి ఈ చర్య ఉపయోగపడిందని అన్నారు.

'కెనడాలో చాలా మంది అభద్రతాభావంతో ఉన్నారు.. ముఖ్యంగా నిజ్జర్ హత్య తర్వాత బ్రిటిష్ కొలంబియాలో సిక్కుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీని వెనుక భారత ప్రభుత్వ హస్తం ఉందని మాకు తెలుసు లేదా నమ్మడానికి మాకు విశ్వసనీయమైన కారణాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ప్రజల రక్షణకు అవసరమైన అన్ని దౌత్య, భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు ఇలాంటి ఇంకో ఘటన చోటుచేసుకోకుండా మరోస్థాయి నిరోధకం ఉండాలని భావించాం.. ఈ క్రమంలో వారు (భారత్) ఇలాంటి మరో చర్య తీసుకోకుండా అడ్డుకోవాలనుకున్నాం' అని ట్రూడో వివరించారు. వాస్తవానికి ఇప్పటికే ట్రూడో ఆరోపణలను భారత్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

కాగా, ఈ ఏడాది జూన్ 18న ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వద్ద గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో పార్లమెంట్ వేదికగా చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య యుద్ధం తారాస్థాయికి చేరింది. ట్రూడో ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్.. ఈ ఆరోపణలను నిరూపించే ఆధారాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది. తాజా ఇంటర్వ్యూలోనూ తన బహిరంగ ఆరోపణల తర్వాత భారత ప్రభుత్వం తమపై తప్పుడు సమాచారంతో దాడి చేసి అణగదొక్కాలని భావించిందని ఆరోపించారు. 'వారు మాపై దాడి చేయడానికి ఎంచుకున్నారు..

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..



మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.







పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే








మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.

ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..





అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, ఫైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి ఫైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..










స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పొగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.

కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..





తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.



గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.



యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?







వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.

ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.





నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.

ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.


కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..

షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, డయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు.



అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.





కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హోల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.


# బంపరాఫర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్--దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ సినిమాపై ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' సినిమా బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ను ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. పవన్ సరసన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ ఉన్న ఇమాన్వీకి ఇది కెరీర్‌లో అరుదైన అవకాశంగా చెప్పొచ్చు.

నటీనటుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీలో హీరోయిన్ ఎంపికపై కూడా ఆసక్తికరమైన చర్చ జరుగు తోంది. ప్రభాస్ హీరో గా నటిస్తున్న 'ఫౌజీ' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ముద్దుగుమ్మ ఇమాన్వీ ఇస్మాయిల్‌ను పవన్ సరసన హీరోయిన్‌గా తీసుకోవాలన్న ఆలో చనలో మేకర్స్ ఉన్నారని ప్రచారం సాగుతోంది. పవన్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని భావించిన సురేందర్ రెడ్డి, ఇమాన్వీ పేరును పరిశీలిస్తున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు ఉన్న ఆమె పవన్ సరసన నటిస్తే మూవీపై మరింత ఆసక్తి పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ముంబైకి షిఫ్ట్



నందమూరి బాలకృష్ణ సినిమాలంటే ట్రేడ్ మార్క్ యాక్షన్‌తో కూడిన ఒక ప్రత్యేక శైలిలో సాగుతుంటాయి. దశాబ్దాలుగా ఆయన సినిమాలను పరిశీలిస్తే, కథా గమనంలో కొన్ని అంశాలు క్రమం తప్పకుండా కనిపిస్తాయి. ముఖ్యంగా రెండు పాత్రలు ఉండటం లేదా ఒకే పాత్రలో రెండు విభిన్నమైన పాత్రలను చూపించడం బాలయ్యకు వెన్నతో పెట్టిన విద్య. బాలయ్య గత చిత్రాల్లోని స్టీరియో టైప్ ఇమేజ్‌ను బ్రేక్ చేసే లా, ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా, అంతే ఇంటెన్స్‌గా గోపీచంద్ డిజైన్ చేసినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమా కోసం బాలయ్య తన లుక్‌ను పూర్తిగా మార్చబోతున్నారట. ఇటీవలే స్క్రిప్టుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ప్రస్తుతం టీమ్ అంతా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైందని తెలుస్తోంది. రాబోయే కొద్ది వారాల్లోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుందట. షూటింగ్ మెజారిటీ భాగం ముంబయిలోని వాస్తవ లొకేషన్లలోనే జరపాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోందని సమాచారం.

ఇక నందమూరి అభిమానులకు పండగ అంటేనే బాలయ్య సినిమా. అందుకే ఈ క్రేజీ ప్రాజెక్టును వచ్చే సంక్రాంతి కానుకగా థియేటర్ల లోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ షెడ్యూల్స్ కూడా దానికి తగ్గట్టుగానే వేగంగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో పెద్ది సినిమాను రూపొందిస్తున్న వెంకట సతీశ్ కిలారు వృద్ధి సినిమాస్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలయ్యకు ఆస్థాన సంగీత దర్శకుడిగా పేరు తెచ్చుకున్న తమన్ ఈ ప్రాజెక్టుకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# అప్ డేట్..







కింగ్ నాగార్జున అభిమానులకు అన్నపూర్ణ స్టూడియోస్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. 'బంగార్రాజు' ఫ్రాంచైజీలో రాబోయే సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఏకంగా రిలీజ్ డేట్‌నే ప్రకటించి ఆశ్చర్యపరిచింది. 2027 సంక్రాంతి కానుకగా జనవరి 15న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక ఆసక్తికర పోస్ట్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్?గా ఉంటాది కదా? డేట్ మార్క్ చేసుకోండి" అంటూ పేర్కొంది. ఈ పోస్ట్‌తో, ఇది 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' చిత్రాల వరుసలో రాబోయే సినిమా అని స్పష్టమైంది. 'బంగార్రాజు' సినిమాలో నాగార్జున ఉపయోగించిన "వాసివాడి తస్సాదియ్యా" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలిసిందే.

గత చిత్రాలకు దర్శకత్వం వహించిన కల్యాణ్ కృష్ణ కురసాలనే ఈ ప్రాజెక్టును కూడా డైరెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి 'సోగ్గాళ్లు' (బహువచనం) అని పేర్కొనడంతో నాగార్జునతో పాటు అక్కినేని నాగచైతన్య లేదా అఖిల్ కూడా నటించవచ్చనే ప్రచారం ఊపందుకుంది. ఇదే జరిగితే అక్కినేని అభిమానులకు పండగే అని చెప్పాలి. దాదాపు ఏడాది ముందుగానే 2027 సంక్రాంతి వంటి కీలకమైన ఫెస్టివల్ స్లాట్‌ను ఖరారు చేయడం ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. అప్పటికే ఆ పండగ బరిలో ఇతర సీనియర్ హీరోల సినిమాలు కూడా ఉన్నట్లు వార్తలు వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ రసవత్తరంగా ఉండే అవకాశం ఉంది. సినిమా టైటిల్, పూర్తి నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# క్లైమాక్స్



హీరో దుల్కర్ సల్మాన్ తాజాగా 'ఆకాశంలో ఒక తార'తో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. పవన్ సాదినేని దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ నేటి నుంచి రాజమండ్రిలో ప్రారంభం కానుంది. హీరో, హీరోయిన్‌పై క్లైమాక్స్ షూట్ చేయబోతున్నారు.

డైరెక్టర్ పవన్ సాదినేని ఈ సినిమా కోసం అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేశారు. బలమైన కథ, పర్ఫార్మెన్స్‌లు ఉన్న క్రేజీ ప్రాజెక్టు ఇది. శృతిహాసన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర చేస్తున్నారు. ఆమె ఫస్ట్‌లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో ఉండబోతుంది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం, సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీ, శ్వేతా సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. వేసవిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# వాళ్లిద్దరికీ మాత్రం



సీనియర్ నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా వెండితెరకు పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. తన తొలి చిత్రం 'అమరావతికి ఆహ్వానం' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మంచి కథ వస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఇద్దరు హీరోలకు మాత్రం మాత్రం చెల్లిగా నటించనని పేర్కొంది.

"పవన్ కల్యాణ్, ఎన్టీఆర్ వంటి స్టార్లకు చెల్లిగా నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. కానీ, విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేనిలకు మాత్రం సిస్టర్ గా చేయను" అని సుప్రీత స్పష్టం చేసింది. వాళ్లిద్దరూ అంటే తనకు చాలా ఇష్టమని, టెన్త్ క్లాస్ పాసయితే అఖిల్‌తో డిన్నర్ కు తీసుకెళతానని అమ్మ మాటిచ్చిందని సుప్రీత వెల్లడించింది. కానీ ఇంతవరకు అది నెరవేరలేదని విచారం వ్యక్తం చేసింది.

హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విభిన్న పాత్రలు పోషించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపింది. సుప్రీత నటిస్తున్న 'అమరావతికి ఆహ్వానం' అనే హారర్ చిత్రం ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదుర్కొన్న ఓ భయంకరమైన అనుభవాన్ని కూడా సుప్రీత పంచుకుంది. బరువు పెరిగావంటూ చుట్టూ ఉన్నవారు అనడంతో తీవ్రమైన ఒత్తిడికి గురయ్యానని, దాంతో బరువు తగ్గాలని తప్పుడు డైటింగ్ పద్ధతులు పాటించానని సుప్రీత భావోద్వేగంతో చెప్పింది. "ఒత్తిడి పెరిగినప్పుడల్లా ఇంకా ఎక్కువ తినేదాన్ని. దాంతో లావయ్యాను. వెంటనే బరువు తగ్గాలని నిర్ణయించుకుని, రోజుకు ఒక పూట మాత్రమే తినడం మొదలుపెట్టా. సుమారు 12 నుంచి 15 గంటలు ఏమీ తినకుండా ఉండేదాన్ని. బిర్యానీలు తినడంతో ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది" అని ఆమె వివరించారు. ఆరోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని, అక్కడ 15 రోజుల పాటు నరకం చూశానని కన్నీటిపర్యంతమయ్యారు. "మంచినీళ్లు తాగినా వాంతులయ్యేవి. దాదాపు 20 రోజులు అన్నం తినలేదు. రోజుకు 15 సార్లు వాంతులు చేసుకున్నా. ఒక దశలో నేను బతకనేమో అనుకున్నా. ఈ బాధ భరించడం కన్నా చనిపోవడం మంచిదనిపించింది. కానీ దేవుడి దయతో కోలుకుని ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాను" అని సుప్రీత తెలిపింది. తన అనుభవం అందరికీ ఒక గుణపాఠం కావాలని, ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వద్దని ఆమె సూచించారు.

# వీడియో వైరల్





దివంగత నటుడు ఉదయ్ కిరణ్ నటించిన క్లాసిక్ లవ్ స్టోరీ 'మనసంతా నువ్వే'. 2001లో వచ్చిన ఈ చిత్రం.. దాదాపు 25 ఏళ్ల తర్వాత సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 4K ఫార్మాట్ లో డాల్బీ సౌండ్ తో వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మేనల్లుడు ఓ స్పెషల్ వీడియో షేర్ చేసుకున్నాడు.

వాలెంటైన్స్ డే స్పెషల్‌గా పలు కల్ట్ క్లాసిక్ లవ్ స్టోరీలు మరోసారి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాయి. వాటిల్లో 'మనసంతా నువ్వే' సినిమా ఒకటి. దివంగత నటుడు ఉదయ్ కిరణ్ నటించిన ఈ చిత్రం.. 2001లో విడుదలై బాక్సాఫీస్ దగ్గర ఘన విజయం సాధించింది. అప్పట్లో యూత్ ఫుల్ లవ్ స్టోరీలలో కొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. ఇప్పటికీ ఈ సినిమా టెలికాస్ట్ చేస్తే, టీవీలకు అతుక్కుపోయి చూసే జనాలు ఉన్నారు. అలాంటి ప్రేమకథా చిత్రాన్ని ఈ వారంలో రీరిలీజ్ చేస్తున్నారు.

'మనసంతా నువ్వే' సినిమాలో ఉదయ్ కిరణ్, రీమాసేన్ జంటగా నటించారు. వీఎన్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎంఎస్ రాజు నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాని పలుమార్లు రీ-రిలీజ్ చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా 2026 ఫిబ్రవరి 14న మరోసారి రీ-రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 4K ఫార్మాట్‌లో డాల్బీ సౌండ్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సున్నితమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ సినిమాని, ఈతరం ప్రేక్షకులకు చేరువ చేయాలనే లక్ష్యంతో మళ్లీ థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయ్ కిరణ్ మేనల్లుడు ఓ స్పెషల్ వీడియో షేర్ చేశాడు.

ఉదయ్ కిరణ్ మేనల్లుడు తేజ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 'మనసంతా నువ్వే' మూవీ రీరిలీజ్ పై స్పందించాడు. "నా పేరు తేజ. నేను ఉదయ్ కుమార్ మేనల్లుడిని. దాదాపు 25 ఏళ్ల తర్వాత ఈ ఫిబ్రవరి 14వ తేదీన మా మామ ఉదయ్ కిరణ్ నటించిన 'మనసంతా నువ్వే' సినిమా మళ్లీ థియేటర్లలో రిలీజ్ అవుతోంది. నాకు చాలా సంతోషంగా ఉంది. నేను అసలు ఊహించలేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా ఇంత లవ్, కేర్, ఎఫెక్షన్, క్రేజ్ ఉందని నేను అనుకోలేదు. ఈ సపోర్టుకి ప్రతి ఒక్కరికి థ్యాంక్స్ చెబుతున్నాను. ప్లీజ్..

అందరూ ఈ నెల 14న థియేటర్లకు వెళ్లి ఈ సినిమా చూడండి. మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ, బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ తో కలిసి వెళ్లి మళ్లీ ఆ మ్యాజిక్ ను ఎంజాయ్ చేయండి. ఇది అన్ని వర్గాల వారిని అలరించే సినిమా. 'మనసంతా నువ్వే' వచ్చినప్పుడు నాకు ఒక ఏడెనిమిది సంవత్సరాల వయసు ఉంటుంది. నేను ఇప్పుడు ఆ సినిమాను మళ్ళీ థియేటర్లలో చూడడానికి నేను చాలా ఎక్సైటింగ్‌గా ఉన్నాను" అంటూ చెప్పుకొచ్చారు తేజ.

# భిన్నంగా...



'బలగం' తర్వాత కావ్య కళ్యాణ్‌రామ్, 'కొత్తపోరడు' తర్వాత అన్వేష్ మైఖేల్ జంటగా రాబోతున్న చిత్రం 'వాట్స్ అప్ నరేష్'. సివివి సినిమా బ్యానర్ మీద భాగ్యలక్ష్మీ చింత నిర్మించిన ఈ చిత్రానికి సివి విశాల్ దర్శకత్వం వహించారు. యూత్‌ఫుల్, లవ్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. నరేష్ పాత్రలో అన్వేష్ మైఖేల్ చిల్ గాయ్ లా కనిపిస్తున్నాడు. ఎనిమిది కోట్లు కట్నం ఇస్తే ఎన్ని కాలాలు అయినా వెయిట్ చేస్తా అనే డైలాగ్‌తో అతని పాత్రని పరిచయం చేశారు. ఇక సాఫ్ట్ వేర్ లైఫ్, ప్రేమ, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక చివర్లో సింపుల్‌గా హాయ్ అంటూ హీరో, హీరోయిన్ల పాత్రల పరిచయం కూడా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపిస్తోంది. ఇక గ్లింప్స్ బ్యాక్ గ్రౌండ్ లో వినిపించిన 'లోకం తీరింతే.. నువ్వే మారాలంతే.. లొల్లె ఒద్దంటే.. తెలివిని కప్పెట్టంతే' అనే లిరిక్స్ సినిమా కథని, హీరో పాత్రను తెలియజేసేలా ఉన్నాయి. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్నారు. విప్లవ్ నైషదం ఎడిటర్‌గా, వేదరామన్ శంకరన్ కెమెరామెన్‌గా వర్క్ చేస్తున్నారు. ప్రేమికుల రోజున ఈ మూవీకి సంబంధించిన రెండో గ్లింప్స్‌ని రిలీజ్ చేయబోతున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.